
దేవరకొండలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

## దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగురవేయాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్

దేవరకొండ, నవంబర్ 11: దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా మరోసారి ఎగరాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గెలవాలని ఎమ్మెల్యే సతీమణి శ్యామలారవీంద్రకుమార్ ఓటర్లను కోరారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కోసం పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని సూచించారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని అన్నారు. ప్రజల మధ్యన వుండే రవీంద్రకుమార్‌కు మరోసారి అవకాశమిచ్చి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణయే అని గుర్తు చేశారు. కేసీఆర్ మూడో సారి సీఎం కావాలంటే దేవరకొండ నుంచి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు అధిక మెజార్టీ ఇవ్వాలని ఆమె కోరారు. ఆమె వెంట కౌన్సిలర్ తస్కిన్ సుస్తానా, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, తౌఫిక్ ఖాద్రీ, వాజీద్‌పాషా, పట్టణ మహిళా అధ్యక్షురాలు చేరుపల్లి విజయలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు మైబెల్లీ, సత్తార్, జానిబాబ, జగదీశ్, రవి తదితరులున్నారు.

## సీఎం కేసీఆర్‌తోనే తండాల అభివృద్ధి

- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్


వర్ధమానిగూడెంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్న యువత

కొండమల్లేపల్లి, నవంబర్ 11: సీఎం కేసీఆర్‌తోనే తండాలు అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్‌కు ఓటేయాలని శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీ హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి 26 ఏండ్లుగా ఎన్నో ఉద్యమాలు చేసినా గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలుపుతోనే అది సాధ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ 500 జనాభా కలిగిన తండాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేడు తండాల్లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని అన్నారు. ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని ఎన్నో హామీలను సైతం అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఉన్నారని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, మంతునాయక్, సురేష్‌నాయక్, యువకులు తదితరులు పాల్గొన్నారు.


కుర్మేడులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## రవీంద్రకుమార్ గెలుపు కోసం విస్తృత ప్రచారం

మాల్, నవంబర్ 11: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. శనివారం ఎంపీటీసీ కుంబం శ్వేతా శ్రీశైలంగౌడ్‌తో పాటు నాయకులు చింతపల్లి మండలంలోని కుర్మేడులో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని కిష్టరాయినిపల్లి, వింజమూరు, వర్కాల, చింత పల్లి, గొడకొండ్ల, తక్కెళ్ళపల్లితో పాటు పలుగ్రామాల్లో వారు ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తేనే తమ బతుకులు మారుతాయని అన్నారు.

# తొమ్మిదిన్నరేండ్లలో అభివృద్ధిలో అగ్రస్థానం

- రైతుబంధు, రైతుబీమా పథకాలతో రైతుల్లో ఆనందం
- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు వారెంటీ లేదు
- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్


డిండిలో ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

డిండి, నవంబర్ 11: తెలంగాణ రాష్ట్రం తొమ్మిదిన్నరేండ్లలో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయడం, 24గంటల కరెంట్‌తో రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలకు వారెంటీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెసోళ్లను మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లను ఆయన సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడో సారి అధికారంలోకి రాబోతుందని దీమా వ్యక్తం చేశారు. ఈ సారి అధికారంలోకి రాగానే ఇప్పుడు ఇస్తున్న రైతుబంధు రూ.16వేలకు, ఆసరా పింఛన్లు రూ.5వేలకు పెంచడంతో పాటు ఎన్నో పథకాలు అమలు చేస్తారని హామీ ఇచ్చారు. తెల్లరేషన్ కార్డు దారులందరికి ప్రతి నెలా సన్నబియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

### దాడులు చేస్తే సహించం

బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడులు చేస్తే సహించమని, రాష్ట్ర పొలిమేర దాకా తరిమికొడతామని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పుకో వడానికి చేసిందేమీలేక ఆ పార్టీ నాయకులు వ్యక్తిగత దూషణలు, దాడులకు పాల్పడుతు న్నారని విమర్శించారు. వారు తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

### గెలుపే లక్ష్యంగా ప్రచారం చేయాలి

బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని వీఏఎస్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ముఖ్యనాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన విధానంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాలు అందుతున్న ప్రతి ఇంటిని, ప్రతి లబ్ధిదారుడిని కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. జడ్పీటీసీ మాధవరం దేవేందర్‌రావు, ఎంపీపీ మాధవరం సునీతాజనార్ధన్‌రావు, వైస్‌ఎంపీపీ పుల్లమ్మ, బీఆర్ఎస్ నాయకులు నేనావత్ కిషన్‌నాయక్, వడిత్యా రమేష్‌నాయక్, వెంకటేశ్వర్‌రావు, ఎంపీటీసీ వెంకటయ్య, స్థానిక సర్పంచ్ సాయమ్మాకాశయ్య, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీనివాసరావు, నాగార్జున్‌రెడ్డి, నాయకులు రాఘ వాచారి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతరావు, రాములు, జంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


డిండిలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు బొమ్మరబోయిన నాగార్జున, చల్లా కోటేష్‌యాదవ్

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 11: ఈనెల 14న హాలియాలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నందున వేలాదిగా కార్యకర్తలు, నాయకులు, యువత, మేధావులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొమ్మరబోయిన నాగార్జున, చల్లా కోటేష్‌యాదవ్ అన్నారు. శనివారం వారు మండలం కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నాగార్జునసాగర్ ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలను కొనసాగాలంటే ఎమ్మెల్యే నోముల భగత్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి స్థాయి నాయకుడిని అని చెప్పుకునే జానారెడ్డి గతంలో ఏనాడూ నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. బీఆర్ఎస్వీ నాయకులు నోముల శంకర్, నాయకులు రామాంజరెడ్డి, మారిపాక కాశి, గోపి, రాంబాబు, సైదులు, భాస్కర్, వనమాలు, బత్తుల అబ్బయ్య, మల్లయ్య, చంద్రయ్య, కోటేష్, కిష్టయ్య, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కేటాయింపునకు కసరత్తు

నిడమనూరు, నవంబర్ 11: శాసనసభ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు ప్రక్రియను అధికారులు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శనివారం నోడల్ అధికారి వజ్రాల జయశ్రీ పర్యవేక్షణలో ఎన్నికల నిబంధనల కనుగుణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు కేటాయించనున్న పోస్టల్ బ్యా లెట్ ప్రక్రియను నిర్వహించారు. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 1009మంది, దేవరకొండలో 32మంది, మిర్యాలగూడలో 327మంది, నల్లగొండలో 335 మంది, మునుగోడులో 22మంది, నకిరేకల్‌లో 39 మం ది, ఇతర 42 నియోజకవర్గాల్లో 208 మంది మొత్తం 1972 మందికి పోస్టల్ బ్యాలెట్ తో పాటు ఫారం–12 ను పంపినట్లు నోడల్ అధికారి వజ్రాల జయశ్రీ తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్లు సరోజా పావని, ప్రమీల, నాయబ్ తహసీల్దార్ నాగమణి, సీనియర్ అసిస్టెంట్ సుష్మిత, గిర్దావర్ శ్రీను తదితరులున్నారు.


నిడమనూరులో పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు ప్రక్రియను చేపడుతున్న అధికారులు